



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం


## ఖమ్మం

సోమవారం 02 సెప్టెంబర్ 2024

- వరదనీటిలో 5000 గృహాలు నీట మునిగిన కవిరాజ్ నగర్ కాలనీలు
- ఇల్లందు క్రాస్ రోడ్డు, జెసి మాల్ , సిఎంఆర్ షాపింగ్ మాల్, కోర్టు ఎదురుగా పెట్రోల్ బంక్ ప్రాంతాలు, మైసమ్మ గుడి వెనక ప్రాంతం, ఎస్సార్ కాలేజ్ నాగార్జున ఫంక్షన్ హాల్ ప్రాంతాలు నీట మునిగాయి.





# జల దిబ్బంధంలో ఖమ్మం

ఖమ్మం చరిత్రలో కనువిని ఎరగని రీతిలో వరద బీభత్సం

-6లో

## సమకాలీన సమాజ ఔన్నత్యానికి ప్రతిరూపం




ఖండాంతరాలకు వ్యాప్తి చెందిన మేధా సంపత్తి

చరిత్ర సృష్టించిన విశిష్టమైన కళాశాల

యస్ఆర్ -బిజీయన్ఆర్ కళాశాల!

-2లో

## ఇప్పుడు కనిపిస్త్తున్న ఖమ్మం సుందరీకరణ



-6లో

అధికారులు నేతల అండదండలతో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు

వందలాది ఎకరాల చెరువు భూములను ఆక్రమించిన వైనం

# సమకాలీన సమాజ ఔన్నత్యానికి ప్రతిరూపం

**ఖండాంతరాలకు వ్యాప్తి చెందిన మేధా సంపత్తి**

**చరిత్ర సృష్టించిన విశిష్టమైన కళాశాల**

**యస్ఆర్ -బిజియన్ఆర్ కళాశాల!**

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి: యస్ఆర్ బిజియన్ఆర్ కళాశాల సామాజిక ఔన్నత్యాన్ని నిలబెట్టి మూడు జిల్లాల ప్రజలకు జ్ఞానగవాక్షంగా నిలిచింది. తొలిసారి వినూత్నంగా కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం (1956-2023) జరుగుతున్న నేపథ్యంలో విద్యారంగంలో ఈకళాశాల సృష్టించిన చరిత్ర విశిష్ట మైనది. ఖమ్మం ఖిల్లాకి ముకుటంగా నిలిచిన కళాశాల పంచిన విజ్ఞాన వీచికలు, అపార జ్ఞానంతో వేలాది కుటుంబాలకు ఉపాధి మార్గం అయ్యింది. ఎన్నేరంగాల్లో ఈకళాశాల పూర్వ విద్యార్థుల కృషి అపూర్వంగా నిలిచింది. విజ్ఞానంతోపాటు సామాజిక అనుభవం అందించడంలో కళాశాల ఔన్నత్యం కొలమానంగా నిలిచింది. 1956లో ఖమ్మం జిల్లా ఏర్పాటుతో పురుషుడు పోసుకున్న ఈకళాశాల 7దశాబ్దాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు, నల్గొండ జిల్లాలోని కోదాడ, సూర్యాపేట, వరంగల్ జిల్లాలోని మహబూబా బాద్, మరిపెడ ప్రాంతానికి విద్యను పంచిన విజ్ఞానమాతగా గౌరవం పొందింది. ఈకళాశాల రాజకీయ చైతన్యానికి పట్టుగొమ్మలుగా నిలిచింది. కళాశాల పూర్వ విద్యార్థులు స్థానిక ప్రజాప్రతినిధులుగా కోకొల్లలుగా సేవలు అందించారు. ఈకళాశాల పూర్వ విద్యార్థులు నల్లమోతు భాస్కరరావు (మిర్యాలగూడ), కొండబాల కోటేశ్వరరావు (మధిర), నల్లగట్ల స్వామి దాస్ (తిరువూరు), బాణోత్ మదన్ లాల్ (వైరా) మాజీ శాసనసభ్యులుగా సేవలందించారు. ఈకళాశాల విద్యార్థి పల్లా రాజేశ్వర రెడ్డి ప్రస్తుతం జనగాం శాసనసభ్యులుగా ఉన్నారు. అంతేకాకుండా పూర్వ విద్యార్థులు పొట్ల నాగేశ్వరరావు, తాత మధు లాంటివారు యంయల్సీలుగా పనిచేశారు. ప్రస్తుతం రాజ్యసభ సభ్యులు, మెట్రో డ్రగ్స్ అధినేత బండి పార్థ సారధిరెడ్డి ఈకళాశాల విద్యార్థినే! ఉభయ తెలుగు రాష్ట్రాలలో విప్లవోద్యమం మూలపురుషులైన బత్తుల వెంకటేశ్వరరావు, రాయల సుబాష్ చంద్రబోస్, బోగా శ్రీరాములు, గాదె మాధవరెడ్డి(దివాకర్), పోటు పుల్లయ్య, పోటు రంగారావు, వద్దెల్లి కృష్ణమూర్తి, నంబూరి సీతారామారావు, సాదినేని వెంకటేశ్వరరావు, యం.శ్రీనివాస్,




బండిరమేష్, చంద్రారెడ్డి లాంటివారు ఎందరో ఉన్నారు. సిపియం నాయకులు పోతినేని సుదర్శన్, సిపిఐ నాయకులు బాగం హేమంత్ రావు లాంటి ఎందరో వామపక్ష రాజకీయ నేతల పుట్టినిల్లుగా ఖ్యాతిగా ంచింది. ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ ఆర్ ఈకళాశాల. ఈకళాశాల నుండి న్యాయమూర్తులు, పాలనా విభాగాల అధిపతులు, బోధనా రంగంలో అపూర్వ మేధస్సు కనిపించిన ఉద్దండులు ఎందరో ఉన్నారు. ఎందరో పారిశ్రామిక వేత్తలుగా, బయోటెక్ కంపెనీ అధినేతలుగా ఈకళాశాల విద్యార్థులు ఎదిగి వేలాదిమంది ఉపాధి బాట పట్టారు. అంతేకాకుండా ఇంకెందరో పూర్వ విద్యార్థులు ప్రతిభావంతులైన డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్నారు. ఇప్పుడున్న, ఉద్యోగులు, రిటైర్ ఉద్యోగులలో 70శాతం మంది ఈకళాశాల ఉత్పత్తినే! అంతేకాదు, కళ ారంగం, క్రీడారంగంలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఘనత ఈకళాశాల పూర్వ విద్యార్థులకుంది. ఊరుమ్మడి బ్రతుకు, చలి చీమల ఫేం నటుడు సత్యేంద్రకుమార్, ప్రముఖ హాస్య నటుడు బాబూమోహన్ ఈకళాశాల పూర్వ విద్యార్థులే. వందలాది ఉత్తమ జర్నలి స్టులు, కవులు,కళాకారులకు పుట్టినిల్లు ఈకళాశాల. మనదేశంలోనే కాక ఈకళాశాల పూర్వ విద్యార్థుల ప్రతిభ, ఖ్యాతి ఖండాంతరాలకు వ్యాపించింది. 70ఏళ్ళుగా విద్యారంగంలో విశిష్టత సంతరించుకున్న యస్ఆర్ %డ% బిజియన్ఆర్ కళాశాల ఇప్పటికీ తెలంగాణా రాష్ట్రంలో న్యాక్ ప్లస్, ప్లస్ గుర్తింపుతో అగ్రస్థానం నిలబెట్టుకుంది. ఇంత విశిష్ట మైన ఈకళాశాల తన జ్ఞాపకాలు నెమరు వేసుకునేందుకు ఈనెల 8న కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరుపుకుంటుంది. ఇంతటి మహొన్నత ఈ కార్యక్రమం జయప్రదం కావాలని ఆశిద్దాం!!

# వరద బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

**జిల్లాలోని లోతట్టు ప్రాంత ప్రజలను ఆదుకోవాలి.**

**భారీ వర్షాలకు ఇళ్ళు మునిగిపోయిన వారికి నష్ట పరిహారం చెల్లించాలి.**

**- సిపిఎం ఖమ్మం జిల్లా కమిటి**

ఖమ్మం, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి :- గత 3 రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు జలమయమైన ఖమ్మంలోని లోతట్టు ప్రాంతాలను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ఈరోజు (ఆదివారం) ఉదయం పరిశీలించింది. ఖమ్మం నగరంలోని కాల్వ ఒడ్డు, రంగనాయకుల గుట్ట, మోతీనగర్, ఎఫ్.సి.ఐ. గోడౌన్స్ ప్రాంతం, కవిరాజనగర్, వరదయ్యనగర్, ఖానాపురం హవేలి, రాపర్తి నగర్ బైపాస్ ప్రాంతం, బుర్హాన్‌పురం లలో వందల సంఖ్యలో ఇళ్ళు మునిగిపోయి ప్రజలు నిరాశ్రయులయ్యారని నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ళు మునిగిపోయిన వారికి తక్షణమే 50 వేలు సహాయం అందించాలని, ఇళ్ళు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరుచేసి కట్టించాలని, నిరాశ్రయుల్నైన వారికి వెంటనే పునరావాసం కల్పించాలని కోరారు.

పునరావాస కేంద్రాలుగా సిపిఎం కార్యాలయాలు: భారీ వర్షాలకు ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలను ఆదుకొనేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లను సిపిఎం జిల్లా కమిటి కోరింది. 3 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి



వారికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, వారికి త్రాగు నీరు, భోజనం తదితర వసతి సదుపాయాలు కల్పించాలని కోరారు. వసతి కేంద్రాలుగా తమ పార్టీ కార్యాలయాలను ఉపయోగించుకోవ ల్సిందిగా కోరారు. ఖమ్మం నగరంలోని ఎన్.ఎస్.పి. క్యాంప్‌లో గల సుందరయ్య భవనం, మంచికంటి హాల్, ఖానాపురం హవేలి పరిధిలోని సత్తెనపల్లి రామకృష్ణ భవన్, ఖమ్మం 3 టౌన్ ప్రాంతం గాంధీనగర్‌లోని ప్రజా సంఘాల కార్యాలయం లను వసతికి పునరావాస కేంద్రాలుగా ఉపయోగించుకోవాలని కోరడం జరిగింది. యుద్ధ ప్రాతిపదికన వెంటనే ప్రజలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ముంపు ప్రాంతాలను సందర్శించినవారిలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, ఎం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం, జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, నందిపాటి మనోహర్, దొంగల తిరుపతిరావు, బండారు రమేష్, షేక్ బషీరుద్దీన్, నాయకులు వై.శ్రీనివాసరావు, ఎస్.కె.అఫ్జల్, డాక్టర్ సి.భారవి తదితరులు వున్నారు.

# ఉభయ జిల్లాల కలెక్టర్లతో నిరంతరం పర్యవేక్షిస్తున్న ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి



**ఎడతెరపి లేని వానల దృష్ట్యా ప్రజలను**

**అప్రమత్తం చేయాలని సూచన**

ఖమ్మం, సెప్టెంబరు 1, ప్రజాశక్తి:మూడు రోజులుగా నిర ంతరా యంగా వర్షాలుకురుస్తుండడంతో..ప్రజలను మరింత అప్రమత్తం చేయాలని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఉన్నతాధికారులను కోరారు. ఈ మేరకు శనివారం, ఆదివారం లలో ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వీ. పాటిల్ లతో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బంగాళాఖాతం లో ఏర్పడిన అల్ప పీడనం తో తీవ్ర వర్షాలు పడుతుండడంతో చెరువులు, వాగులు ఉప్పొంగి వరద ప్రభావం నెలకొంటున్న దృష్ట్యా.. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. ఖమ్మంలో మున్నేరు పరిధితో పాటు.. అటు భద్రాద్రి లో లోతట్టు ప్రాంతాల్లో యుద్ధప్రా తిపదికన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రవాణా నిలిచి రాకపోకలు ఆగిపోయిన మార్గాల్లో సత్వర%శీ%గా స్పందిం చాలని ఎంపీ కోరారు. తాను స్వయంగా పలు ప్రాంతాలను సందర్శిస్తానని ఈ సందర్భంగా రఘురా%శీ% రెడ్డి అన్నారు.

# వరద బాధితుల సేవలో భట్టి

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 1, ప్రజాజ్యోతి: అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఖమ్మం జిల్లా మధిర మండలం వంగవీడు గ్రామం బుగ్గ వాగు వద్దకు చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుగ్గవాగు మధ్యలో వరద నీటిలో చిక్కుకున్న వెంకటేశ్వర్లను సురక్షితంగా రక్షించే సహాయ కార్యక్రమాలను దగ్గరుండి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీసు కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పర్యవేక్షించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ కలెక్టర్, సిపి, అధికారులకు తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేస్తూ వర్షం వరదలో చిక్కుకున్న వెంకటేశ్వర్లును వరద నీటినుంచి సురక్షితంగా కాపాడారు. వరద ప్రభావిత ప్రజల కోసం ఏర్పాటు చేసిన సహాయక కేంద్రం, వసతి గృహం ను అర్ధరాత్రి మూడు గంటల సమయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీసు కమిషనర్ సునీల్ దత్ గార్లతో కలిసి కల్పించిన సౌకర్యాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు.

# నేడు మండలాల్లో చేపట్టే ప్రజావాణి రద్దు

ఖమ్మం, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి: భారీ వర్షాల నేపథ్యంలో నేడు (సోమవారం) జిల్లా, మండల స్థాయిల్లో చేపట్టే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి, కలెక్టరేట్ కు గాని, మండల తహసీల్దార్ కార్యాలయాలకు గాను రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మేమున్నామని మీకేం కాదనే ధైర్యం ఇవ్వండి

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- పాలేరు నియోజకవర్గంలో సహాయక చర్యల్లో నిమగ్నమవ్వండి
- ప్రజలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను అధికారులతో కలిసి సమన్వయం చేయండి
- తన అభిమానులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విజ్ఞప్తి



ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి:నమస్కారం నేను మీ పొంగులేటి . పాలేరు నియోజకవర్గ ప్రజల దయనీయ పరిస్థితిని చూసి నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. ఇలాంటి దీన స్థితి ఏర్పడుతుందని కలలో కూడా నేను ఊహించలేదు. తుఫాను ప్రభావంతో మిగిలిన ప్రాంతాలలాగానే నేను ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గం కూడా అతలాకుతలమైంది. నియోజక`వర్గంలోని అన్ని మండలాల్లోని పలు గ్రామాల్లో, తండాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు స్తంభించాయి. వరదల్లో చిక్కుకుని బయటకు రాలేని వారు ఉన్నారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో ముగ్గు రు వ్యక్తులు కొట్టుకునిపోతుండగా ఒకరిని రక్షించడం జరిగింది. మిగిలిన ఇద్దరిని రక్షించేందుకు చర్యలు చేపట్టాం. ముంపు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎయిర్ లిఫ్టింగ్ కి కూడా వాతావరణం సహకరించడం లేదు. ఎప్పటికప్పుడు జిల్లా, నియోజకవర్గ, మండలాధికారులతో నేను మాట్లాడుతూనే ఉన్నాను. ఇప్పుడు కావాల్సిందల్లా పాలేరు నియోజకవర్గ ప్రజానీకానికి మేమున్నాం అనే ధైర్యం. నా ప్రతినిధులుగా నా అభిమానులందరూ ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. స్థానిక అధికారులు, సిబ్బందితో కలిసి ప్రజలకు కావాల్సిన పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయండి. ఆహార పానీయాలను అందించండి. వర్షాల కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం చేయించే ప్రయత్నం చేయండి. అధికారులు, సిబ్బంది ఇందుకు సంబంధించిన చర్యలు చేపడుతూనే ఉన్నప్పటికీ మీ వంతుగా శీనన్న అభిమానులుగా తోడ్పాటు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నానంటూ ఆదివారం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఓ ప్రకటనను విడుదల చేశారు.

# ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదురుకోవడానికి సిద్ధంగా ఉండండి

అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రెస్క్యూ టీం లను ఏర్పాటు చేసుకోవాలని హైడ్రాకు ఆదేశం

ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవడానికైనా కలెక్టర్లు సిద్ధంగా ఉండాలి

వరద ముంపు ప్రాంతాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని కలెక్టర్లకు ఆదేశం

వరద నీరు ఉధృతంగా ప్రవహించే రోడ్ల పైన వాహనాలను అనుమతించొద్దని పోలీస్ శాఖకు ఆదేశం

ఖమ్మం నుంచి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబరు 1, ప్రజా జ్యోతి: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలెక్టర్లను ఆదేశించారు. ఖమ్మం నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి నది తీరం వెంబడి అధికారులు 24/7 అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు గురించి ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, రాష్ట్ర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. సచివాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లు పాల్గొన్నారు. సోమవారం కూడా రాష్ట్రంలో భారీ వర్షాలు ఉన్నట్టు వాతావరణ శాఖ చేసిన సూచనలను పాటించి లోతట్టు ప్రాంతాలు వరద ప్రభావిత ముంపు గ్రామాల్లో విద్యా సంస్థలకు సెలవులను ప్రకటించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. చెరువుల ఆక్రమణలు తొలగించే పనిలో నిమగ్నమైన హైడ్రా ప్రస్తుతం తొలగింపులను రెండు మూడు రోజుల పాటు విరామం ప్రకటించి ఈ విపత్తును ఎదుర్కొనేందుకు రెస్క్యూ ఆపరేషన్ టీమ్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్తగా తీసుకోవాల్సిన చర్యల గురించి హైడ్రా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని పేర్కొన్నారు. వరద ముప్పు ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, అవసరమైన ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలకు తరలించి తగిన భోజన వసతి, వైద్య సదుపాయం ఏర్పాటు చేయాలని చెప్పారు. వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలను చేపట్టాలని అత్యవసర సేవలకు కావాల్సిన నిధులను ఆర్థిక శాఖ ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. వర్షాల నేపథ్యంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ఉదయం మధిర తహశీల్దార్ కార్యాలయం నుంచి ఎన్పీడీసీఎల్ పరిధిలో ఉన్న విద్యుత్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు వెల్లడించారు. విద్యుత్తు, మంచినీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వరద నీరు ఉధృతంగా ప్రవహించే రోడ్ల పైన వాహనాలను అనుమతించొద్దని పోలీస్ శాఖను ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో శనివారం అర్ధరాత్రి నుంచి పరిస్థితిని స్వయంగా తాను పర్యవేక్షిస్తున్నానని చెప్పారు. మధిర మండలం వంగవీడు గ్రామంలో వాగులో చిక్కుకున్న మత్స్య కార్మికుడు వెంకటేశ్వర్లను రక్షించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా అలర్ట్ గా ఉందిరాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై రాష్ట్ర ప్రభుత్వం చాలా అలర్ట్ గా ఉన్నదనీ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు, చర్యలు తీసుకున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన తర్వాత మీడియాతో డిప్యూటీ సీఎం మాట్లాడారు. వరద ముంపు, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి అధికారులను అప్రమత్తం చేసి ముమ్మరంగా సహాయక చర్యలను చేపడుతున్నట్లు వివరించారు. జంట నగరాల్లో వరదల వల్ల ఏర్పడే విపత్తును ఎదుర్కోవడానికి హైడ్రా ను సన్నద్ధం చేశామని వెల్లడించారు. ఆపరేషన్ రెస్క్యూ టిమ్ లను అందుబాటులో ఉంచామని చెప్పారు.

# విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త పడండి

మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి విద్యుత్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడిన విద్యుత్ సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 1, ప్రజాజ్యోతి:రాష్ట్రం లోని జిల్లాల వారీగా విద్యుత్ సరఫరా గురించి క్షేత్రస్థాయిలో ఉన్న టి జి ఎన్ పి డి సి ఎల్ అధికారులు అయిన నలుగురు సీఈలు, 16మంది ఎస్ఈలు, 40 మంది డీఈ లతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడి అక్కడి పరిస్థితులను తెలుసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం కలిగిన చోట పునరుద్ధరణకు కలెక్టర్ పోలీస్ రెవెన్యూ జిల్లా శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చేయాలి వరదల వల్ల నీట మునిగిన సబ్ స్టేషన్లు, పిడుగులు పడి దెబ్బతిన్న చోట మరమ్మతులు పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయంగా వాటి పరిధిలో ఉన్న గ్రామాలకు పక్క సబ్ స్టేషన్ నుంచి విద్యుత్తును సరఫరా చేయాలని ఆదేశించారు 24/7 అలర్ట్ గా ఉండి కంట్రోల్ రూమ్ నుంచి వచ్చే ఆదేశాలను క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులు ఎప్పటికప్పుడు అమలు చేయాలని చెప్పారు.విద్యుత్తు స్తంభాలు, విద్యుత్తు వైరు, ట్రాన్స్ఫార్మర్లు మిగతా మెటీరియల్ అందుబాటులో ఉంచుకోవాలి.విద్యుత్ అంతరాయం పునరుద్ధరణ పై ఎస్ఈ లతో ఎప్పటికప్పుడు సమక్షించాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డిని ఆదేశించిన డిప్యూటీ సీఎం భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న నదులు, వాగుల వరద ఉధృతిపై రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్ గా ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి అనుక్షణం ఎక్కడికక్కడ పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఎలాంటి పరిస్థితులు వచ్చిన ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేశాం. విద్యుత్తు, నిత్యవసర వస్తువుల సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని జాగ్రత్తలు చర్యలు తీసుకుంటున్నాం.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. శిథిలమైన పురాతన భవనాల్లో ఉండకుండా వెంటనే వాటిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి.విద్యుత్ అంతరాయానికి సంబంధించిన సమస్యలు ఉంటే ప్రజలు వాటి పరిష్కారం కోసం విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన 1912 , 18004250028 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు ప్రజలనుంచి వచ్చిన సమస్యను పరిష్కరించడానికి కంట్రోల్ రూమ్ నుంచి నిత్యం పర్యవేక్షణ కొనసాగుతుంది. సామాజిక బాధ్యతను విస్మరించి విధుల పట్ల నిర్లక్ష్యం వహించే విద్యుత్ అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం.

# నీట మునిగిన ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్.





సత్తుపల్లి రూరల్, సెప్టెంబర్ 1:(ప్రజా జ్యోతి) రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలో పలు ఇల్లు జలమయమయ్యాయి. సింగరేణి ప్రభావిత ప్రాంతం కావడంతో గ్రామం చుట్టూ ఎత్తైన మట్టి గుట్టలు ఉండడం వలన ఎగువ ప్రాంతం నుండి వచ్చిన నీరు కాలనీ పై పడుతుందని సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని చరవాణి ద్వారా తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దయానంద్ విజయ్ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని గ్రామ కార్యదర్శి రవి ని ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధీకరణలో సింగరేణి సంస్థ సహకారం అందించాలని గ్రామానికి ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ నిర్మించాలని కిష్టారం సింగరేణి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు కోరారు. దీనిలో భాగంగా ఉడతనేని అప్పారావు, నరుకుళ్ళ అప్పారావు, కడారి మదీనా, మారోజు నాగేశ్వరరావు, మారోజు శ్రీను, పాలకుర్తి ప్రభాకర్, నక్క దాసు, పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే సహా ఉన్నారు.

## ఎడతెరిపిలేని వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి...ఎంఎల్ఏ మట్టా.



సత్తుపల్లి సెప్టెంబర్1 ప్రజా జ్యోతి. : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటికి రావద్దని, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం వేంసూర్ మండలంలో కందుకూరు, ఎర్రగుంట, చౌడవరం, ఎస్సీ, ఎస్టి కాలనీలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల ఎవరూ బయటికి రావద్దని, ఎమర్జెన్సీ అయితే మేమే బయటికి తీసుకెళ్తాం, ఎటువంటి ఇబ్బంది వున్న అధికారులను సంప్రదించండి, అర్జెంట్ అయితే తప్ప బయటికి రావద్దు అని ప్రయాణాలు అసలే పెట్టుకోవద్దు అని అన్నారు. నీట మునిగిన ఇండ్లను పరిశీలించారు. కొంతమంది మాకు నూతన కాలనీ లు కావాలని ఆమెను వేడుకొనగా త్వరలో అర్హులైన వారందరికీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోర్స చంద్రశేఖర్ రెడ్డి, ఏ.ఎం.సి మాజీ వైస్ చైర్మన్ వెంకటప్పా రెడ్డి, వెల్ది జగన్మోహన్ రావు, ఎర్ర సత్యనారాయణ, మందపాటి వెంకటరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, నాగులు, భాష నాయక్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయస్సే ముఖ్యం.. డాక్టర్ మట్టా.



సత్తుపల్లి సెప్టెంబర్1 ప్రజా జ్యోతి : భారీ వర్షాలు పడుతుండటంతో ఆదివారం సిద్ధారం రోడ్ లో వరద నీరు పైకి వచ్చి వాహనదారులకు ఇబ్బంది కలగడంతో, విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆ ప్రదేశానికి వెళ్లి జెసిబి సహాయంతో నీటిని మళ్ళించారు. దీనివల్ల వాహనదారులకు, పాదాచార్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రయాణం సులువుగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రెండు రోజులు వర్షపాతం పట్ల అప్రమత్తంగా ఉండాలని, కాలువలను దాటవద్దని, ప్రయాణాలు వాయిదా వేసుకోవటం మంచిదని, ప్రజలు ఎట్టి పరిస్థితిలోనూ ఇబ్బంది పడవద్దు అని 24/7 మేము అందుబాటులో ఉన్నామని ఎవరికి ఎటువంటి ఆపద వచ్చినా సంప్రదించాలన్నారు. ప్రజల శ్రేయస్సే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, మట్టా చెన్నారావు, కమల్ పాషా, గాదె చెన్నారావు, రఫీ, మానుకోట ప్రసాద్, కొప్పుల నరేందర్ రెడ్డి, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, తోట సుజలా రాణి తదితరులున్నారు.

## అత్యుత్తమ కమ్యూనిస్టు సర్వదేవభట్ల





### సిపిఐ నేత బాగం హేమంతరావు

ఖమ్మం, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి: త్యాగాలతో, పోరాటాలతో సర్వదేవభట్ల రామనాథం అత్యుత్తమ కమ్యూనిస్టుగా నిలిచారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. అనేక మందిని తన జీవిత కాలంలో కమ్యూనిస్టులుగా తయారు చేశారన్నారు. సర్వదేవభట్ల రామనాథం 32వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ సనాతన కుటుంబంలో జన్మించిన రామనాథం వందల ఎకరాల భూములను పేదలకు పంచారని హేమంతరావు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శిగా బలమైన కమ్యూనిస్టు ఉద్యమానికి పునాది వేశారన్నారు. భారతదేశంలోనే కమ్యూనిస్టు నాయకునిగా పేరొందిన చంద్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య, దేవులపల్లి వెంకటేశ్వరరావు లాంటి వారికి పార్టీ సభ్యత్వం ఇచ్చి కమ్యూనిస్టులుగా తీర్చిదిద్దారని ఆయన తెలిపారు. పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించడమే మనం ఆయనకు ఇచ్చే సరైన నివాళి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్ కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, ఎఐఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి.

### అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దు.. మాజీ వైస్ ఎంపీపీ దాసరి.



సత్తుపల్లి సెప్టెంబర్1 ప్రజా జ్యోతి. : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) ఆదివారం అన్నారు. గంగారం గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండి, అర్జెంటు అయితే తప్ప, బయటికి వెళ్ళవద్దని, రైతులు వర్షంలో మోటార్ల వద్దకు వెళ్లవద్దని, కరెంటు స్తంభాలు తాకవద్దని, ఎక్కడైనా కరెంటు తీగలు తెగి పడిపోతే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని, ముఖ్యంగా పొంగిపొర్లుతున్న వాగులను రోడ్డులను దాటే ప్రయత్నం అసలే చేయొద్దని, ప్రాణం పోతే తిరిగి రాదు అని గ్రామ ప్రజలకు సూచించారు. మట్టి గోడలలో నివసించే వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అక్కడ ఉండవద్దని, సురక్షితమైన ప్రాంతానికి వెళ్లాలని ఆదేశించారు, ఇంకా 2 రోజులపాటు ఈ వర్షాలు ఉంటాయని జాగ్రత్తగా ఉండాలని ప్రాణ నష్టం జరిగేటట్టు మాత్రం చేసుకోవద్దని తెలిపారు. గంగారం పరిసర ప్రాంత ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉన్నా,వారికి సహాయ, సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు.

## బాధితుల తరలింపునకు హెలికాప్టర్..డిప్యూటీ సీఎం ఆదేశం



ఖమ్మం సెప్టెంబర్ 1, ప్రజాజ్యోతి :ఖమ్మం జిల్లాలో మున్నేరు వాగు వరద ఉధృతి వల్ల ఖమ్మం పట్టణం ప్రకాష్ నగర్, తీర్థాల, వాల్యతండా లో కొంతమంది చిక్కుకుపోయారు. వారిని రక్షించడానికి సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ పంపించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో ఫోన్లో మాట్లాడి చెప్పారు. అయితే హైదరాబాదులో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో హెలికాప్టర్ రావడానికి అనుకూలంగా లేకపోవడంతో విశాఖపట్నం నుంచి తెప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. విశాఖపట్నంలో వర్షం లేనందున నేవల్ బేస్ డిఫెన్స్ అధికారులతో మాట్లాడి విశాఖపట్నం నుంచి ఖమ్మం కు హెలికాప్టర్ ను పంపించాలని కోరారు. హెలికాప్టర్ పంపించడానికి వారు సానుకూలంగా స్పందించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ ను అక్కడి అధికారులతో ఈ విషయమై సమన్వయం చేస్తున్నారు.

## రియల్ హీరో ఎస్ఐ నాగుల్ మీరా



ప్రాణాలకు తెగించి వ్యక్తిని కాపాడిన ఎస్సై



చింతకాని, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి: బలే సూరిబాబు(42)ఏలూరు జిల్లా గుడివాక లంకకు చెందిన వ్యక్తి పని నిమిత్తం పాతర్లపాడు తుమ్మలమ్మ చెరువు దగ్గర కాపలా ఉంటున్నారు. నేరడ నుండి చింతకాని వెళ్దామని ప్రయత్నం చేయగా కాలు జారి నేరడ చింతకాని మధ్యలో దాసరి బంధంలో పడి పోవడం జరిగింది. సుమారు రెండు గంటల పాటు వరదలో చిక్కుకొని ఉండటంతో స్థానికుల సమాచారం మేరకు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ షేక్. నాగుల్ మీరా తన సిబ్బంది డి.మాల్సూర్, ఏం బాలకృష్ణ తో కలిసి స్థానికులు శ్యామ్, ఏం. నరసింహారావు తో కలిసి గంట పాటు శ్రమించి బాదితున్ని రక్షించారు.

# పంట కాలవలు తలపిస్తున్న వైరా మున్సిపాలిటీ రోడ్లు





**వైరా డ్రెయినేజీలకు మోక్షం ఎప్పుడు**

**వర్షాకాలంలో విష జ్వరాలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం**

**సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్.**

వైరా, సెప్టెంబర్ 01 ( ప్రజా జ్యోతి ): వైరా మున్సిపాలిటీగా మారినప్పటి నుంచి పేరుకు మున్సిపాలిటీ తప్ప అదనంగా అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధులు శూన్యమని, కానీ మున్సిపాలిటీ పేరుతో అన్ని రకాల పన్నులు పెరిగాయని, అన్ని వర్గాల ప్రజలపై అదనపు భారం పడిందని, ప్రజల ఆరోగ్యం గురించి ప్రభుత్వం పేపర్ ప్రకటనలు తప్ప ఎటువంటి ప్రయోజనం లేదని, “గుడ్డి ఎద్దు చేలో పడ్డట్లు” చందంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిధులు ప్రకటనలు చేస్తున్నారని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ విమర్శించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వైరా మున్సిపాలిటీలో జలమయం అయిన పలు ప్రాంతాలను ఆదివారం సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సుంకర సుధాకర్ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన వరద నిటితో వైరా రోడ్లు పంట కాలువలను తలపిస్తున్నాయని, మురికి నీరు చాలా ఇండ్లలోకి చేరిందని, వర్షాకాలంలో విష జ్వరాలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు వర్షాకాలం సీజన్లో ప్రారంభానికి ముందుగానే ప్రభుత్వం నిధులు కేటాయించి, వాటి పరిధిలో ఏ ఏ అవసరాలు అతి ముఖ్యమో వాటి ప్రాధాన్యత ప్రకారం స్థానిక పాలకవర్గం చేయాల్సిన పని ప్రతిదానికీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిధులు కేటాయిస్తున్నారని, దీనివలన ఆ నిధులు దేనికి కెటాయిచారో ఆ పనులు చేయటంతో తక్షణ అవసరాలు తీరిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రాబోయే కాలంలో వైరా మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ తో డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటు చేసి వరదల భారీ నుండి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు కొంగర సుధాకర్, మాడపాటి మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

# వరద ముంపు గురైన ప్రాంతాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





వైరా, సెప్టెంబర్ 01 ( ప్రజా జ్యోతి ): ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలోని ఇందిరమ్మ కాలనీ వద్ద వరద ముంపు గురైన ప్రాంతాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పరిశీలించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సోమవరం నల్లచెరువు పొంగి ప్రవహించటంతో వైరా మున్సిపాలిటీలోని ఇందిరమ్మ కాలనీ లోతట్టు ప్రాంతం జలదిగ్బంధన అయింది. దీంతో ఆ కాలనీ ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలించారు. మధిర నుండి ఖమ్మం వైపు రోడ్డు మార్గం నుంచి వస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇందిరమ్మ కాలనీ సమీపంలో నీట మునిగిన పంట పొలాలను ఇందిరమ్మ కాలనీ ని పరిశీలించారు. నీట మునిగిన ఇళ్ల కాలనీ ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. వైరా, కొణిజర్ల, ఏన్కూరు, మండలాలలో వరద ముంపు గురైన ప్రాంతాలను అధికారులు పరిశీలించి స్థానిక ప్రజలను ఆదుకోవాలని కోరారు.



# చింతకాని మండలంలో డిప్యూటీ సీఎం బట్టి పర్యటన





చింతకాని, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి: రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో చింతకాని మండలంలోని అనేక చెరువును కుంటలు వాగులు, వంకలు జలమయమయ్యాయి. అనేక చోట్ల చెరువులు పొంగిపొర్లతో దిగటం వాగులు పొంగి గ్రామాల్లోకి రావడం జరిగింది. బట్టి విక్రమార్క వెంటనే మండల కేంద్రంలో నల్ల చెరువును పరిశీలించి తక్షణమే సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులు ఎవరు తమ పరిధిని వదిలి వెళ్ళొద్దని వర్షాలు పూర్తిగా తగ్గి ప్రశాంత వాతావరణం నెలకునే అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు

# జల దిగ్బంధంలో ఖమ్మం

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి:**




గత రెండు రోజులుగా కురుస్తున్న కుండబోత వర్షంతో ఖమ్మం జల గుండంగా మారింది. గత 24 గంటల నుంచి తినడానికి తిండి తాగడానికి నీళ్లు లేక వందలాదిమంది పిల్లలు, పెద్దలు ఇంటి పైకెక్కి ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి వరద ప్రాంతాల్లో పర్యటించి అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉన్న ఇంకా వేలాదిమంది ప్రజలు సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఖమ్మం నుండి హైదరాబాద్ వెళ్లే రహదారి నీటి ప్రవాహంతో నిండిపోగా ఇల్లెందు వెళ్లే దారిలో కాపురం చెరువు తెగి పూర్తిగా రోడ్లన్నీ జలమయమయ్యాయి దీంతో ఇది ప్రయాణాలు పూర్తిగా రద్దు కొత్తగూడెం రూట్ లోని వెలుగుమట్ల దగ్గర పెద్ద ఎత్తున నీరు నిలవడంతో ఈ ప్రాంతం పోయాయి ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు చింతకాని వెళ్లేదారిలో పూర్తిగా వాగులు వంకలు నిండి రోడ్లపైకి మూడు నాలుగు అడుగుల ఎత్తు నీళ్లు రావడంతో ఆ ప్రాంతం లో రాకపోకలు బంద్ అయ్యాయి దీంతోపాటు బోరకల పోయేదారిలో ద్వంసలపురం చెరువు తెగటంతో ఆ ప్రాంతం వెళ్లే వారు ఇబ్బందులకు గురయ్యారు.

మధిర నియోజకవర్గంలో

ట్రాక్టర్ ఎక్కి ప్రయాణించి వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రెవెన్యూ పోలీస్ అధికారులను విద్యుత్ శాఖ అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ సహాయక కార్యక్రమాలను చేపట్టారు.

మీనవోలు నుంచి పెద్ద గోపారం వరకు ట్రాక్టర్ ఎక్కి వరద ఉధృతిని పరిశీలించిన డిప్యూటీ సీఎం అత్యంత కఠిన పరిస్థితుల మధ్య ట్రాక్టర్ ఎక్కి ప్రయాణించి ఎర్రుపాలెం మండలం లోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం వరకు మీనవోలు- పెద్ద గోపవరం గ్రామాల మధ్యన కట్టలేరు పొంగి పొర్లి రోడ్డు పైన వరద నీరు ప్రవహించడంతో మీనవోలు హనుమంతుని వాగు వద్ద ట్రాక్టర్ ఎక్కి పెద్ద గోపవరం వైపు వెళ్లి డిప్యూటీ సీఎం పరిస్థితిని సమీక్షించారు. శనివారం వాగులో గల్లంతై మృతి చెందిన భవానిపురం గ్రామానికి చెందిన మలిశెట్టి సాంబశివరావు కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలిపారు. పెద్ద గోపారం భీమవరం, భవానిపురం లో పరిస్థితులను సమీక్షించారు. ఆ తరువాత అయ్యవారి గూడెం కు చేరుకొని ఇటీవల హైదరాబాద్ లో మృతి చెందిన మొంద్రు ప్రశాంత్ కుటుంబాన్ని పరామర్శించారు.

**పొంగులేటి పర్యటన**

రాజీవ్ గృహకల్ప లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం సాయంత్రం పర్యటించి ఆ ప్రాంతంలో వరదల్లో చిక్కుకున్న వారిని కాపాటకు అధికారులను అప్రమత్తం చేశారు. బాధితులకు అందించాల్సిన చర్యల పై అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ పొంగులేటి ఆదేశాలతో రంగంలోకి రెస్క్యూ టీం దిగి అనేక మంది ప్రజలను ప్రమాదం నుంచి కాపాడారు. రాజీవ్ గృహ కల్ప వరదల్లో చిక్కుకున్న వారిని పడవల్లో బయటకు తీసుకు వస్తున్న రెస్క్యూ టీం గత రాత్రి కూడా ఇంకా ప్రజలు కాపాడే ప్రయత్నంలో ఉన్నారు. పరిస్థితిని దగ్గర ఉండి సమీక్షిస్తున్న మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు తక్షణమే వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు.

ఒక ఖమ్మం పట్టణంలో సుమారు 20000 కుటుంబాల పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. వేలాదిమంది కట్టుబట్టలతో బయటకు రాగా వందలాదిమంది ఒకేసారి పెద్ద ఎత్తున వరదరావడంతో ఎక్కి ప్రాణాలను కాపాడుకున్నారు.

## ఇప్పుడు కనిపిస్తున్న ఖమ్మం సుందరీకరణ

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి:**

ముందస్తు ప్రణాళిక లేకుండా, ముండమోపి ఆలోచనలతో, అభివృద్ధి అంటూ చేసిన దగుల్బాజీ చేష్టలకు జనం ఇబ్బందులు పడుతున్నారు. సుందరీకరణ పేరుతో కోట్లు కుమ్మరించి, చెరువులను కబ్జా చేసి, కుదించి, వాటిపై ట్యాంక్ బండ్ లు రోడ్లు కట్టించి మూసేశారు. వర్షం వస్తె ఖమ్మం నీటిని తోడి ఏట్లో పోసే అతి పెద్ద డ్రెయినేజీ గోళ్ళపాడు ఛానల్ మొత్తం పూడ్చేసి, పార్కులు కట్టారు. రోడ్లు మొత్తం కబ్జా అయ్యాయి. రఘునాధపాలెం నుంచి లకారమ్ చెరువు వరకు వున్న లింక్ చెరువులు పొంగి పొర్లితే ఆ నీరు ఎటు పోవాలి. అవన్నీ అపార్ట్మెంట్లు, ఇన్డివిడ్యువల్ ఇళ్లు నిండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. %ఖీూ% లో అధికారులు పర్మిషన్స్ ఇవ్వడం తో ఇప్పుడు మోసపోయిన వాళ్ళు మునుగుతున్నారు. రామన్నపేట, దానవాయి గూడెం నుంచి ఖమ్మం పాత బస్ డిపో వరకు ఖమ్మం జలమయం అయ్యింది. నీళ్లకు ఎటుపోవాలో దారి తెలియక రోడ్డు పైనే తిష్ట వేసి, భయంకరమైన ట్రాఫిక్ జామ్ అయ్యింది. త్రీ టౌన్ ఏరియా, మోతినగర్, బొక్కలగడ్డ కు పరిమితమయ్యే వరద ముంపు, అధికారుల, కొందరు ప్రజాప్రతినిధుల స్వార్ధం వల్ల ఖమ్మాన్ని అతలా కుతలం చేస్తుంది. ఖానాపురం హవేలీ చెరువు లోకి, రఘునాథ పాలెం నుంచి అలుగు పారి వస్తుంది. ఖానాపురం చెరువు మొత్తం కబ్జా అయ్యింది, ఇంకా అవుతుంది. ఆ చెరువు అలుగు పడి, ఎన్నెస్పి యూటి కింద ఎగతట్టి, న్యూ విజన్ స్కూల్, ప్రగతి నగర్, చైతన్య నగర్ మీదుగా కబ్జా అయిన ఇరుకు నాలాల్లో దూరలేక, వైరా రోడ్డు పై వాగు రూపం దాల్చాయి. డివైడర్ నీ పగలగిడితే గానీ నీరు పోయే పరిస్థితి లేదు. రెండు చోట్ల డివైడర్ లు పగులగొట్టారు. ఈ నీరంతా, నాగార్జున ఫంక్షన్ హాల్ పక్క నుంచి లకారము చెరువులో చేరేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నా సాధ్యం కావట్లేదు. జేసిబిలతో గండ్లు కొట్టి నీళ్ళను నిమజ్జనం చేస్తున్నారు. పోలీసులు, ఈతగాళ్లు, ఆర్మీ అవసరం అయ్యే స్టేజికి ఖమ్మాన్నీ తెచ్చారు. రాష్ట్రం మొత్తం మునిగినా ఖమ్మం కమాన్ లా నిలిచే రాతి గడ్డ. ఇప్పుడు నీళ్లకు, కన్నీళ్లకు అడ్డా.. అమాత్యా ఇకనైనా మేలుకొని కబ్జా అయిన నాలాలకు పునరావాసం కల్పించాలి. పర్యాటక నాటకం పేరుతో, కట్టిన ఫంక్షన్ హాళ్లు, హొటళ్ళు, క్లబ్ లు, తొలగించి, చెరువులను చెర నుంచి విముక్తి కల్పించాలి. సమగ్ర సర్వే చేసి శాశ్వత హద్దు రాళ్ళు పెట్టాలి. ఒక్కరాత్రి వర్షానికి డివైడర్లు పగలకొట్టుకొనే రోజు లేని ఖమ్మం వచ్చిన రోజే.. నిజమైన సుందరీకరణ.

## ఖమ్మంలో మున్నేరు ఉధృతి..

**జలదిగ్బంధంలో కాలనీలు.. సాయం కోసం బాధితుల ఆర్తనాదాలు**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో ఖమ్మం జిల్లాలో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలకు వరదగా వరద పోటెత్తుత్తున్నది. మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. దాంతో వాగు పరివాహకంలోని 15 కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రాజీవ్ గృహకల్ప, వెంకటేశ్వర్‌నగర్, మోతీనగర్, బొక్కలగడ్డ కాలనీతో పాటు పలు ప్రాంతాల్లోకి వరద పోటెత్తింది. కాలనీలో నీటమునగడంతో బాధితులు ఇండ్లపైకి చేరుకున్నారు. వరద చుట్టుముట్టడంతో బయటకు వెళ్లేందుకు అవకాశం లేకుండాపోయింది. ఇండ్లపై నుంచే రక్షించాలంటూ వరద బాధితులు ఆర్తనాదాలు చేస్తున్నారు. ఇండ్లపైకి చేరుకొని సహాయం కోసం వందలాది మంది నిరీక్షిస్తున్నారు. ఉదయం నుంచి అల్పాహారం లేకుండా సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. అయితే, అధికారులు సహాయక చర్యలు చేపట్టలేదంటూ పలుచోట్ల బాధితులు ఆందోళన చేపట్టారు. ఎంపీగార్డెన్స్‌లో ఎనిమిది మంది కార్మికులు చిక్కుకుపోయారు. రక్షించాలంటూ సహాయం కోసం కార్మికులు ఎదురుచూస్తున్నారు. మరో వైపు ఏపీ సీఎం చంద్రబాబుతో మంత్రి తుమ్మల మాట్లాడారు. మున్నేరు వరద బాధితుల కోసం హెలికాప్టర్లను పంపాలని కోరారు. కాసేపట్లో మున్నేరు వద్దకు హెలికాప్టర్లు చేరుకోనున్నాయి. అలాగే, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విశాఖ నేవీ అధికారులతో మాట్లాడారు. ఖమ్మం నగరానికి నేవీ హెలికాప్టర్లను పంపాలని విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం నుంచి కాసేపట్లోనే ఖమ్మానికి హెలికాప్టర్లు చేరుకోనున్నాయి.